**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# భారతీయ జానపద జీవనం – ఒక పరిశీలన

**శ్రీమతి ఎన్. కనకదుర్గ**
తెలుగు ఉపన్యాసకురాలు,
పి.ఆర్. ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి),
కాకినాడ.

**జాన పద విజ్ఞానం :**

జానపదమనేది జన పదశబ్దజనితం జనపదమనగా గ్రామము, దేశము అని అర్థము. గ్రామము అంటే పల్లె కనుక జానపదమంటే పల్లె జనులకు సంబంధించినది అని చెప్పుకోవచ్చును.

జానపదము అనగా దేశము గ్రామము. గ్రాముల నుండి పొందు పన్ను మొదలగు అర్థాలు కూడా ఉన్నాయి. అలాగే జానపదాలు అంటే మనుష్యలు అనే జానపదుడు అంటే పల్లెటూరి వాండ్ర, మోటు వాడు అని నిఘంటువులో చెప్ప బడ్డా వ్యవహారంలో జానపదులనగా పల్లె జనులనీ జానపదమనగా పల్లె జనులకు సంబందించిన విశేషం అని మాత్రమే స్థిర పడింది.

జనపదము అనగా పల్లెటూరు జనపదమన నివసించు జనులు జానపదులు జ్ఞాన పద విజ్ఞానాన్ని ఇంగ్లీషులోని పోకీలోరికు సమానార్థకముగా వాడుతున్నారు.

- ఈ పోకీలోరీ అనే పదాన్ని "డబ్ల్యు. జె.థాంన్" 1846లో రూపొందించాడు.
- జానపద విజ్ఞానానికి సంబందించిన నిర్వచనము " బ్రూన్ వాండ్" ఇలా చెప్పారు.

పల్లెజనులకు సంబంధించిన జ్ఞాన సంపదయే జానపద విజ్ఞానం. దీనిని స్థూలంగా రెండురకాలుగా విభజించవచ్చు.

1. జానపదుల విసర్గ విజ్ఞాన నిది
2. జానపదులకు విజ్ఞాన దాయకమై పెన్నిటి

**1) జానపదుల విసర్గ విజ్ఞాన నిది :**

జానపదుల యొక్క సమాజ విజ్ఞాన నిది పరంపరానుగత మైనది. శతాబ్దాల తరబడి వారసత్వముగా ఒకరి నుండి మరియొకరికి సంక్రమిస్తూ ప్రవహిస్తున్న సజీవ స్రవంతి ఇది వారి విద్య, వైద్యం, ఆహార విహారం, వ్యవహారం మొదలైన రంగాలలో విశేషంగా కనిపిస్తుంది.

**విద్య :** వీరిది చాల వరకు వానాకాలపు చదువులు ఎదుకంటే పల్లెజనులు సేద్యం వృత్తిగా గల రైతులు, రైతుకూలీలు వీరికి సంవత్సరంలో వానాకాలం తీరిక, ఊడ్పులు పూర్తయి మరల పంట కోతకొచ్చె వరకూ

పనిపాటుం - డవు ఇదే వర్షఋతువు ఈ సమయంలో వీదుల్లో అరుగుల మీద పాఠాశాలలు నిర్వచించే పంతుళ్ళవద్ద ఓనమాల ప్రారంభించి శతకాలు పద్యాలు కంఠస్థం చేస్తూ, పోలాల్లో స్వేచ్ఛగా గొంతెత్తి పాడుతూ శృతిలయము తమంత తాముగా తమ్ము వరించెటట్టు చేసుకుంటారు. సంగీతసాహిత్యాలు ఇలా వారి రక్తనాళాలలో ప్రవేశి స్తాయి. పెద్ద బాలశిక్ష, వీరి పారాయణ గ్రంథం, భారత భాగవతాది పురాణీతిహాసాలు వింటూ వానిలోని నీతులను జీర్ణించుకుంటూ వానిని తమ నిత్యజీవితాల మీదికి అనువర్తింపచేసుకొనేవారు. రాముడు లాంటి కొడుకు, సీతలాంటి కూతురు వారు మనసారా కోరుకొనేది "యద్భావ్యంతద్భవతి" అన్నట్లుగా తల్లిలా మెలిగే కూతుళ్ళు, తండ్రి వృత్తి కొడు స్వీకరించేవారు. కర్షకుని బిడ్డలు కర్షకలే, చెమటోడ్చి పని చేసి ధాన్య రాసులు పండించి అన్నదాతలై అందరినీ ఆదుకునే వారు. కమ్మరి, కుమ్మరి కరణం, కంసాలి, సారె, పురోహిత వృత్తుల వారు తమ పిల్లలను తమ వృత్తులలోనే ప్రవీణులుగా, ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దేవాడు కల విద్యకు సాటిరాదు. 'గువ్వలచెన్నా' అనేది వారి నరసరాలలో నాటుకు పోయిన మాట అందువల్ల వారి నిరుద్యోగ సమస్య అనేది లేదు ఇది విద్యావిష యకంగా వారి విజ్ఞాన సరి.

**వైద్యం :** జ్ఞ్యాన పదుల వైద్యం వారికి అనుభవం నేర్పిన విద్య. తమ పూర్వుల నుండి అందుకే బడిన విది.

ఇంగ్లీషు వైద్యం రాక ముందు పల్లె సీమల్లో ఆయుర్వేద వైద్యం ప్రసిద్ధిగా సాగింది. దీనికి ఆద్యుడు ధన్వంతరి. 'చరకసంహిత' ప్రమాణ గ్రంథం దీనిలో పెరిన్నికగన్ని వైద్యులకు మెడల్స్ యిచ్చి బిరుదులిచ్చి పల్లకీల మీద కూడా ఊరేగించేవారు. ఆరోజుల్లో రాజ వైద్యులు కూడా వీరే, ఇప్పటికి కూడా ఆల్లోపతి వైద్యానికి లొంగని దీర్ఘరోగాలకు మొండి వ్యాధులకు ఇదే శరణ్యం తరువాత జర్మని నుండి దిగుమతి కాబడిన హోమియో వైద్యం కూడా బాగా ప్రచారం పొందింది.

వీటి అన్నింటికన్న ముందు సమాజానికి గొప్ప సేవ చేసింది జానపదుల అనుభవ వైద్యం ఇటి నాటు వైద్యమని, గబ్బాకు పుచ్చాకు వైద్యమనీ కొట్టి పారెయ్యడానికి వీల్లేదు. నాడి చూసి రోగం నిర్ణయించే ప్రక్రియ జానపదుల సొత్తు. వీరు చేయి పట్టుకొని నాడి చూసి వాతం, పిత్తం, శ్లేష్మం వగైరాలు హెచ్చు తగ్గులు, గమనించి మందులిస్తారు. ఈ మందులు కూడా అతి తేలికగా లభ్యమయ్యేది చాలావరకు చిట్కావైద్యమే. ఉదాహరణకు, తేలు కుట్టింది ఆనుకోండి వెంటనే చింత పిక్క అరగదీసి కుట్టిన చోట అంటిస్తే టక్కున ఆతుక్కుపోతుంది. పది నిమిషాలలో ఆ విషం అంతా పీల్చుకొని ఆపిక్క ఊడిపోతుంది. దెబ్బ తగిలి రక్తం కారుతుంటే దానిపై ముగ్గువేసి కిరసనాయిలు పోస్తారు. వెంటనే రక్తం కట్టడి పోతుంది

గజ్జి కురుపులకు ఆముదం, సున్నం కలిపి రాస్తారు. చేమువోడి పోతుంది కురుపు మూడిపోతుంది, చిడుముకు మురు పిండాకు పసుపు ఉప్పుకలిపి నూరి రాస్తారు తగ్గిపోతుంది, చిడము,

గజ్జి తగ్గడానికి సముద్ర స్నానం చేయిస్తారు. అదికూడా ఒక మందు కింద లెక్కే. ఒంటిమీద పొక్కులకు "మాచపత్రి ఆకు" పసరు రాస్తారు. తామరాకు చిక్కుడాకురుద్దినా, కొబ్బరి పెంకు కాలుస్తుంటే వచ్చే చమురు రాసినా తగ్గిపోతుంది ఇలా వైద్యం తేలిగ్గా చేస్తారు. సెగ్గడ్డలకు తెలగపిండి పెరుగులో నాన బెట్టి కట్టు కట్టి పక్వానికి వచ్చాక 'చంద్రకాంతం చెట్టు ఆకును ఆముదంతో వేడిచేసి అంటిస్తారు. అది కోసేసి చీమునంతటినీ వోడ్చేసి మానిపోతుంది ముఖం మీద మొటిమలకు అల్లంరసం ఆరారా రాస్తారు తగ్గిపోతాయి. చిడుపుడి కాయలకు సున్నం చాకలి సోడా కలిపి అంటిస్తారు రాలిపోతాయి. సప్పికి మాడకి విప్పళ్ళు మిరియాలు, దాల్చిన చెక్క చెంబు పిక్కలు కలిపి ఆరగదీసి ఆ గంధం పూస్తారు. మందుకు కాకినాడ దగ్గరకు వెళ్ళేవరకు అల్పాచమనంకూడా చెయ్య కూడదు. అంత కఠోరమైన నియమం. ఆ చెట్లు రోగిదగ్గర చింపుతారు ఆమాద తగ్గిపోతుంది. అయితే చుట్టు పొగ వాసన వంటివి అయిదారు రోజుల వరకూ రోగి దగ్గరకు రానీయకూడదనే నియమం వుంది. ఈ చేట్లతో పాటు మందుకుడా యిస్తారు.

కవుకు దెబ్బలకు ములగాకూ, వామ్ము ఉడికించి కట్టుకడతారు. నడుము నొప్పికి కోడిగుడ్డులోని తెల్లసొన గుడ్డకి రాసి సెగను కాసి పట్టు వేస్తారు. ఇరుకు నొప్పికి బెణుకు నొప్పికి చింతపండు ఉడికించి పట్టువేస్తారు. వాతం నొప్పులకు తెల్లజిల్లేడుపాలు పాడుస్తారు. మలుగుపాము నడుం ముక్క వండిపెడతారు. కీళ్ళనొప్పులకి ఉడక బెట్టున కేబేజీ ముక్కలు ముక్కలుగా తరిగి రోగి కాళ్ళకూ చేతులకూ మర్దనా చేస్తారు. కాళ్ళుచేతులూ తిమ్మిర్లకు నీరుల్లిపాయ మెత్తగా నూరి మర్దనా చేస్తారు. తగ్గిపోతాయి కాళ్ళ పగుళ్ళకి ఆముదంలో పసుపు కలిపి పగుళ్ళత రాస్తారు. కొంతమంది నిమ్మకాయ తొక్క రుద్దుతారు.

తలలోపేను కొరుకుడుకు ఎర్రమందారపువ్వు రుద్దుతారు. చండ్రుకు మెంతులు నానబెట్టి రుబ్బి ఆముద్ద తలకు మర్దనా చేసి తలంటు తారు. పాము కరిస్తే వెంటనే 12 ఏండ్ల బాలుని మూత్రం 150 గ్రాము త్రాగిస్తే విషం విరిగి పోతుందుట సాదారణంగా దానికి వైద్యం దిష్టులు కొందరు నాలుగు బాటలు కలిసిన చోట దిగదుడిచిన బల్యన్నం పోయిస్తారు. ఈ భుత వైద్యంతోబాటు ఇంటిదగ్గర మాములుగా గచ్చాకు పుచ్చాకు వైద్యం కూడా చేయిస్తుంటారు. దేనికి తగ్గుతుందో తెలియదు. కాని మొత్తం మీద భూత వైద్యానికి కుడా గిరాకీ ఎక్కువే. దీర్ఘ రోగాలకు నల్ల కోడి పెట్టను దిగదుడిచికోస్తారు. ఇంకా రోగం బలీయ మైనదైతే పందితోనూ డప్పుల తోనూ మిట్టమధ్యాహ్నం వేళ దిగదుడుపు తమ వీది దాటి వరకూ అందరూ తలుపులు మూసేసుకుంటారు. లక్ష్మివారం ఒక ముస్లిం యీ భూత వైద్యం చేస్తాడు. చాలమందికి అతని మాట నమ్మకం.

పశువులకు జబ్బు చేస్తే కూడా జానపదులు తమ జ్ఞాన వైద్యం తోనే బాగు చేసుకుంటారు. కీళ్ల నొప్పులు, వాతం నొప్పులకు గుర్రులేయిస్తారు. అంటే అక్కడ వాతలేస్తారు. ఆకలి పెంచడానికి ఉప్పు నల్లేరు కలిసి కారం నీళ్ళతో గొంతులో గొట్టంతో పోస్తారు. దొమ్మ రోగానికి కొఱ్ఱగంజి పోస్తారు ఆవులు,

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

గేదెలు ఈనినపుడు బాలింత రాలికి పాత బియ్యం అన్నం లాగే పాత వడ్లు, ఉలవలు ఉడకేసి పెడతారు. పశువులకు సాధారణంగా వచ్చే పారుడు రోగం, కాళ్ళకుగాళ్ళు తగలడం గొంతువాపు గురక రోగం మాద, కురము వాతం ఇలాంటి జబ్బులు కూడా వీరు తమ నాటు వైద్యం తీనే తగ్గిస్తారు.

**ఆహారం:**

చేలో పండించుకున్న వడ్లు దంచుకుని చక్కగా బియ్యం చేసుకుని వండుకుంటాడు. ఇది తవుడుతో కలిపి వుంటింది 'బి' విటమిన్' సంపూర్ణంగా వుంటుంది

**గిరుజన జనపదులు :**

గిరిజన జానపదుల తీరు తెన్నులు, వేరు గోదావరి సీమ గిరిజనులతో వాల్మికులు, కొండరెడ్లు, లంబాడీలు కోయలు ఎక్కువ వాల్మీకులు హరిజన కుటుంబాల వారు. ఈ అడవి పల్లెలకు ముఠాలని పేరు ఈ ముఠాలకు అధిపతులను ముఠా దారులంటారు. వీటికి మూరాగుమస్తాలు కూడా ఉండేవారు. మీరు మన మునసబు కరణాలు వంటి వారు

**దాన ధర్మాలు**

ఇంటికి బిక్షానికి వచ్చిన_ముష్టివారిని పొమ్మనకుండా దోసెడు బియ్యం వేస్తారు._రాత్రులు "మాదాక బలం బాబయ్య " అంటూ వచ్చే గంగిరెడ్డవారు వగైరాలకు గిన్నెతో తెచ్చి అన్నం ముద్దలు వేస్తారు. చారు కుర్రలు మజ్జిగ కూడా పోస్తారు అలాగే పంట కాలంలో బిక్షకులకు పొలాల్లో వరిమోపులు, వరిపనలు దానం చేస్తారు.

**నృత్యాలు :**

వీరు చేసే నృత్యాలకు సహకారులు డప్పు, డోలు, ఫ్లుటు వాయిద్యాలు తలపై కొందరు కొమ్ములు కట్టుకుంటారు . అది జంతువు వేష మన్న మాట జంతువు ఎలా వేటాడుతుందో వీరి నాట్యంలో కళ్ళకు కట్టినట్టు కనబడుతుంది. అలాగే వీళ్ళు జంతువుల్ని వేటాడే విధం కూడా కనిపిస్తుంది. మగవాళ్లు డోళ్ళు వాయిస్తుంటే ఆడ వాళ్ళు చెయ్యి చెయ్య పట్టుకుని వలయంగా తిరుగుతూలయాను గణంగా నాట్యం చేస్తుంటారు. వీరి సహజ దుస్తులతో చేసే యీ నాట్యం ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది.

ఈ మద్య వీరి 'దింసా' నృత్యం దేశప్రఖ్యాతి పొందింది ఇందు ఆడామగా ఒకరి నడుములొకరు పట్టుకుని వలయంగానిలు చుని లయతో ఆడుగులు వేస్తూ ముందుకి వెనక్కి నడుస్తూ జట్టులు జట్టులుగా విడుతూ విడుతూ రకరకాలు విద్యాసాలతో నృత్యాభినియం చేస్తుంటే మొన్న ఢిల్లీయే దిమ్మెరి_పోయిందట రిపబ్లిక్ దినోత్సవాలలో వీరిది ఒక కళగా గుర్తించి గౌరవించడం ఆనందింపదగిన విషయం మారు తున్న ప్రపంచంతో వీరుకూడా కొమ్ములవాడు మరొక తెగ. వారు కొమ్ము ఊదుతాడు . ఇలా చేసేదాన్ని బట్టి వీరి శాఖతీర్పడ్డాయి.

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

**భూమి పండుగ :**

వీరికి భూమిపండుగ ప్రధానమైనది. ఈ పండుగ కాలంలో మహిళలు పాటలు పాడుతు ప్రయాణి కుల్ని ఆపుచేసి మరి కానుకలు అడుగుతారు. సరిగా చెప్పాలంటే మీద బడి జేబులో చెయ్యిపెట్టి తీసుకుంటారు వాళ్ళు అలా మీద పడటం వీరికి సరదా. వీరు పాడే ప్రతిపాటలను రేలారేలా అనే పదంవుంటుంది. ఈ రేలా పదానికి వయసు మీరిన కోయ సీతమ్మ నడిగితే ముసి ముసిగా నవ్వి ఓ కథ చెప్పుతుంది. భారత కాలంలో భీముడు గిరిజన కన్య హిడింబితో ఆడవుల్లో ప్రేమాయణం సాగించినప్పుడు వాళ్ళిద్దరూ వెదురు పొదలు మాటున రెల్లు దుబ్బుల చాటున చేస్తున్న రతిక్రియలు చూసి సాటి గిరిజన కన్యలు తాపంతో " రేలా రేలా' అని పాడుతారు

**పెళ్ళిళ్ళు :**

వీళ్ళ పెళ్ళిళ్ళ వ్యవహారం చాలా విచిత్రంగా ఉంటుంది. ఆడ, మగా, పెద్ద, చిన్నా అంతా సంతలకీ తీర్థాలకీ వెళుతుంటారు. ఆ దారిలో యువతీ యువకులు ప్రేమించుకొని యువతి యువకులు ఎత్తుకు పోవడం. ఆ తరువాత ఆవైపు పెద్దలూ యీ వైపు పెద్దలూ చేరి సంఖ్య పరిచి పెళ్ళి చేయ్యడం ఇది పద్ధతి వెళ్ళు ఓలిగా గాడిదల్ని పందుల్ని యిస్తారు. వ్యభిచారం తప్పుకాదు. అందుకే వీరిలి హత్యలు ఉండవు తమకి ఇష్టమైన వారిని వివాహం చేసుకోవచ్చు.

**జానపద ప్రదర్శన కళలు :**

సంగీతం నృత్యం అభినయం ఉండే ప్రదర్శక కళలన్నీ ఈ విభాగంలో చేరతాయి. గాత్రం సంగీతం వాద్య సంగీతం తోలు బొమ్మలాట యగ్లాగానం, వీధి భాగవతం కోలాటం పగటి వేషాలు, బహు రూపాలు, గారడీ విద్యలు మొద|| జనపదులు ప్రదర్శించే కళలలో ముఖ్యమైనవి.

**ముగింపు :**

జనపదులు యొక్క జీవితాలు చాల అందమైనవి. వీరు అమయంగా ఉన్న వీల్లు యొక్క జీవితాలను చాల సంతోషంగా గడుపుతారు. ఆచారాలు అలవాట్లు మనకి విచిత్రంగా ఉన్న వీరికి మాత్ర ఒక దైవంగా బావిస్తారు ప్రతి పని ఒక దేవుడు వచ్చి చెప్పినట్లుగా చేస్తు ఉంటారు.

అందరిని గుడ్డిగా నమ్ముతారు. ఏపని అయిన కష్టబడి చేస్తారు కష్టాని నమ్ముకుంటారు. సుఖంగా కూర్చొని తినాలి అనుకోరు కష్టని నమ్ముకొని జీవితాని సాగిస్తారు. వీరికి ముడనమ్మకాలు మూడ విశ్వాసాలు ఆచారులు, అలవాట్లు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుత జన పదులు కూడ చదువు కోవడానికి మక్కువ చూపిస్తున్నారు.

**ఆధార గ్రంథాలు**

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం -ఆచార్య ఆర్వీయాన్ సుందరం

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

2. ఆంధ్ర జన పద గేయ వాఙ్మయ చరిత్ర - టేకుమళ్ళ కామేశ్వరరావు
3. విజ్ఞాన సర్వస్వము - సంస్కృతి
4. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర - ఆచార్య దివాకర్ల వెంక టవ రావిగారు.
5. జానప కాళ సంపద - ఆచార్య తూమాటి దొడప్పగాడు